# వీధినాటకాలు

ఈ రోజుల్లో టికెట్ కొనుక్కొని సినిమాలూ, నాటకమ్మూ వగైరాలు చూడాల్సొస్తోంది. నాలుగ్గోడల మధ్య చెమట కార్చుకుంటూ చూడాలి. అలా చూడ్డంలో థ్రిల్ ఉండదు.

మా చిన్నప్పుడు విలేజస్‌లో వేసే వీధి నాటకాలు. వాటిని చూడటానికి మేము పడే తాపత్రయం గుర్తొస్తే నవ్వొస్తుంది.

బడిలేని ఊరుంటుందేమో కాని గుడిలేని ఊరుండదు. సంవత్సరం పీరియడ్‌లో గుడి మొహం ఎవరూ చూడకపోయినా ఫెస్టివల్ మాత్రం గ్రాండ్‌గా ఎరేంజ్ చేస్తారు. కమిటీ ఏర్పాటు చేస్తారు. ప్రప్రథమంగా భోగం



మేళం బుక్ చేయడంతో కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. ఆ రంగంలో నిష్ణాతులైన వారు రాజమండ్రియో, మంటపేటో వెళ్ళి మంచి మేళాన్ని తీసుకొచ్చే బాధ్యతని మీద వేసుకోవడానికి ముందు కొస్తారు. వచ్చిన మేళానికి స్పెషల్ క్వార్టర్స్ ఎటాచ్ చేస్తారు. గాడిద మొహాన్ని బూడిద రాసినట్టు వాళ్ళు మొహమంతా పౌడరు రాసుకుని పందిరిలో రకరకాల 'విన్యాసమ్స్' చేస్తూ కళారాధకుల్ని అలరిస్తూ వుంటారు.

గంట పోయిన తరువాత చూడాలి వాళ్ళ మొహాలు. పౌడరూ ప్లస్ చెమటతో కలసి తయారయిన సంతృప్త ద్రావణం మెడ మీదికి జారుతూ ఉంటుంది. అయినప్పటికి ఆడియన్స్‌ని నిరాశపర్చడం యిష్టంలేక కార్యక్రమం కొనసాగిస్తూనే ఉంటారు. మనం అసలు విషయం వదిలేసి సైడ్ ట్రాక్ పట్టేశాం. లీవిట్.

ఈ రాత్రి ఫలానా నాటకం ఉందని డప్పుతో ఊరంతా దండోరా వేయిస్తారు. డప్పార్టిస్టు ముందు తెచ్చిన హుషారుతో తన ఇన్‌స్ట్రుమెంటు మెడలో వేసుకుని బయలుదేరతాడు. మన బాడ్‌లక్ కొద్దీ రోడ్డు మీదున్నామనుకోండి. కర్ణభేరీస్ బద్దలయ్యేలా వాయించి విషయం వివరిస్తాడు. రాత్రి నాటకానికి వెళ్ళినా వెళ్ళకపోయినా ఆ ఆర్టిస్ట్ మాటలు రోజంతా చెవుల్లో గింగిర్లు తిరుగుతుంటాయి. అంత స్ట్రాంగ్‌గా ఉంటుందతడి వాయిస్.

దండోరా రాగానే నా వయసున్న పిల్లల్నందర్నీ పిలిచి నాటకానికి వెళ్ళే తీర్మానం ప్రపోజ్ చేసేదాన్ని ఆ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడేది. ఒకళ్ళో ఇద్దరో వీటో చేసినా వాళ్ళ హెల్త్ రీజన్స్ తప్ప మరే ఇతర పాలిటిక్స్ కాదు. పెద్ద వాళ్ళ దగ్గర క్లియరెన్స్ సర్టిఫికెట్స్ సంపాదించకలిగిన వాళ్ళే వెళ్ళేవాళ్ళం.

గ్రీన్ రూమ్‌లోకి మమ్మల్ని ఎంటరవ్వనిచ్చే వారు కాదు. తడికెల సందుల్లోంచి అతికష్టంమీద ఆర్టిస్టులందర్నీ చూసేవాళ్ళం. అవసరమైతే అక్కడ లాఠీఛార్జి కూడా జరిగేది. పరిస్థితి అదుపు తప్పుతుంటే అక్కడ కర్ఫ్యూ విధించేవారు. మేము వచ్చేసి తెరకు దగ్గరగా కూర్చునేవాళ్ళం. తెరమీద రాజభవనాలు, ఉద్యాన వనమ్స్, బొమ్మలు బాగుండేవి. కాని, తెరలు ఎప్పుడూ చాకలి ఫేస్ చూడవేమో డోకొచ్చేంత కంపు కొడుతుండేవి. డ్రామా జరుగుతున్న సమయంలో రైన్ కురిసినప్పుడు, తెరమీద మురికి, రైన్ వాటరూ సంగమించగా ఏర్పడే మోడ్రన్ ఆర్ట్ కూడా తెరకు వింత అందాన్నిచ్చేది. పాబ్లో, పికాసో లాంటి వాడు ఆ ఆర్ట్ అర్థం చెప్పాలి తప్ప మనమెవ్వరం చెప్పలేం.

పౌరాణిక నాటకంలో అయితే ఎప్పుడూ నారదుడే వచ్చేవాడు. అప్పుడే తయారు చేసిన జీడి కడ్డీని నోట్లో పెట్టుకుంటే ఎలా సాగుతుందో అలా సాగదీసేవాడు పద్యాన్ని. నారదుడికి నియర్‌గా కూర్చున్నాం కనుక సంగీతంలో పై షడ్జమానికి వెళ్ళినప్పుడు సాగే మెడని చూసి నవ్వుకునేవాళ్ళం. చింతామణి నాటకమైతే మాకు మరీ హేపీగా ఉండేది. కాని ఎప్పుడూ సుబ్బిశెట్టిని చూసిన పాపాన పోలేదు. సుబ్బిశెట్టి వస్తాడని నిద్రవస్తున్నా కళ్ళు వత్తికాయల్స్‌లా చేసుకుని చూసేవాళ్ళం. భవానీ శంకరుడు, బిల్వ మంగళుడు ఒకళ్ళ తర్వాతొకళ్ళు పోటీగా పద్యాలు పాడుతూ మా దుంపతెంపేవారు. సుబ్బిశెట్టి ఎప్పుడొచ్చేవాడో తెలియదు కాని, నాటకం అయిపోయిన తరువాత మమ్మల్ని తొక్కుతూ వెళ్ళేవారు జనం. గబగబా లేచి మాలో ఎవ్వరం సుబ్బిశెట్టిని చూడలేదని బాధపడి ఇంటికి వచ్చేవాళ్ళం.

—గోపరాజు వెంకట నరసింహారావు

"ఏమిటండీ గుర్నాధంగారూ! హడావుడిగా వస్తున్నారు?"

"ముందు అర్జంటుగా నా కుడిచేతిని ఎక్స్-రే తియ్యండి మీరు రిజల్ట్స్ చెప్పేరని అందులో పొరపాటు ఏమీలేదని చెప్పే వరకు- మా ఇంట్లో వాళ్ళకి నిద్ర పట్టదు.




ఊఁ ఊఁ అర్జంట్ డాక్టరుగారూ......!" రొప్పుతూ చెప్పుకు పోతున్న గుర్నాధం వంక నింపాదిగా చూశారు డాక్టరు!

"మీరలాగే నిమ్మళంగా వుంటార్లెండి మాకేమో మా బాధలు కొండంతలు మీకేమో గోరంతలు- ఊఁ ఇంకా ఆలోచిస్తూ నిల్చున్నారేం- ముందు నా పని కానివ్వండి...."

"ఎందుకండీ వృధాగా డబ్బు ఖర్చు ఏదయినా నొప్పో బెణకడమో జరిగితే మందేస్తాగా...."

## కాలమ్ దాటని కథ

"అదేం కుదర్దు ముందు పని కానివ్వండి ఎక్స్‌రే తీసి- ఏం లేదని డాక్టర్ చెప్పటంతో గుర్నాధం 'హమ్మయ్య' అంటూ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

"ఇంతకీ అసలుసంగతి ఇప్పుడైనా చెప్పండి.... చేతికి ఏదైనా జరిగిందా?"

"ఏం జరగలేదండి- ఈ రోజు మా నాన్నగారిది తద్దినం. సరేలెమ్మని బీద వాళ్ళకి అన్నదానం. వస్త్రదానం చేశాం పనివాళ్ళకూ కూడా బలంగా పెట్టాం- అంతా అయి ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళేటప్పుడు- నాలో భయాన్ని ప్రవేశపెట్టి వెళ్ళారు. ఒక్కరి మాట అయితే నేన్నమ్మేవాడిని కాదు. ప్రతి ఒక్కరూ అదే మాట. అందుకని పరుగెత్తుకుంటూ మీ దగ్గరికొచ్చా...."

"ఇంతకీ వాళ్ళు ఏమన్నారో చెప్పారు కాదు...."

"నీ చేతికి ఎముక లేదు. నీ చేతికి ఎముక లేదు. అంటూ ఒకటే గోలనుకో- ఎముక లేకపోతే ఏదైనా క్యాన్సర్ క్రిందకు దిగుతుందేమోనని...."

డాక్టర్ లోలోపల నవ్వుకుంటున్నారు!

—కోలపల్లి ఈశ్వరరావు